8688339954
ఈకాలం వార్త
The Perfect Telugu Daily




## SSK సమాజ్ ఆదిలాబాద్ అధ్యక్షులుగా..

# ఆదిత్య కందేశ్కర్!





ఆదిలాబాద్ ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షులుగా ఆదిత్య కందేశ్కర్ గెలుపొందారు. ఆదివారం సామాజ్ భవనంలో జరిగిన ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి పై 58 ఓట్ల మెజారిటీతో గెలుపు సాధించారు. సమాజ్ ప్రధాన కార్యదర్శిగా బండేవార్ రాజ్ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన బచ్చేవాలా కిషోర్ కుమార్, ఖాందేశ్ ఉత్తంకుమార్ తెలిపారు.

**సమాజ్ అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే**

కులస్తులు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన కార్యవర్గ సభ్యులు ఖత్రి సమాజ్ అభివృద్ధికి పాటుపడాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి) సమాజ్ అధ్యక్షునిగా బీజేపీ నేత ఆదిత్య ఖండేష్కర్, ప్రధాన కార్యదర్శిగా బండేవార్ రాజ్ శ్రీనివాస్ గెలుపొందడంతో ఆదివారం నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు.



